నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 23, ఫిబ్రవరి 2024 పేజీలు: 04



## విద్యార్థులు టెన్త్ పరీక్షలకు సిద్ధమవ్వాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్..

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):**

**పదవ తరగతి విద్యార్థులు** వార్షిక పరీక్షలు అనగానే భయపడాల్సిన అవసరం లేదని చదువుకున్న విషయాలను అత్యుత్తమంగా రాసేందుకు ప్రయత్నం చేయాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వర్ ఉద్బోధించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఎం.బి గార్డెన్స్ లో ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న పదో తరగతి ఎస్సీ, ఎస్టీ, బి.సి. విద్యార్థులకు ప్రేరణ, పునఃశ్చరణ తరగతులు నిర్వహించారు. అన్ని సబ్జెక్టులపై నిపుణులతో ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ విద్యార్థులకు పరీక్షల పట్ల మానసిక సంసిద్ధత ధైర్యాన్ని నింపారు. విద్యార్థులు వార్షిక పరీక్షలు అనగానే అనవసర ఆందోళన పడుతుంటారని ఆందోళన వల్ల చదువుకున్నది సైతం పరీక్ష రాసే సమయంలో మరచిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. అందువల్ల భయాన్ని వీడి చదువుకున్న వాటిని బాగా రాసే విధంగ ప్రయత్నం చేయాలని సూచించారు . తద్వారా పదో తరగతిలో మిగతా 2లో..





## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం..



- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 21:**

**తెలంగాణ రాష్ట్రంలో ఉన్న** గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మండలంలోని కంటాయపాలెంలో ఈజీఎస్ నిధుల నుండి రూ.15లక్షలు, పెద్ద మంగ్యా తండాలో రూ.5 లక్షలు, భోజ్యా తండాల్లో రూ.5 లక్షలు, టీక్యా తండాలో రూ.5 లక్షలు సీసీ రోడ్డు నిర్మాణానికి, టిక్యా తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలతో నిర్మించే పనులకు గురువారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మిగతా 2లో..

## ఆర్థిక అక్షరాస్యత అవగాహనపై 24న వ్యాసరచన పోటీలు

- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి-జయశంకర్ ఫిబ్రవరి 22**



**పాఠశాలల స్థాయి నుండే** విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ మరియు సైబర్ పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ఈనెల 24వ తేదీన 8, 9వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ గురువారం ఒక ప్రకటన ద్వారా ఆదేశించారు. లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న 8, 9వ తరగతి విద్యార్థులకు రాత్రికి రాత్రే నేను మిలినియర్‌గా మిగతా 2లో..

## చిన్నారుల మిస్సింగ్ కథ సుఖాంతం

- మంత్రాలయంలో పోలీసులకు దొరికిన చిన్నారులు





వివరాలు 02లో..

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



(మొదటిపేజీ తరువాయి..)

ప్రతి హామీని నిలబెట్టుకుంటామన్నారు. త్వరలో పాలకుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తొలి విడత రూ.10 కోట్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం చేసిన అవినీతి సొమ్ముతో 20 సంవత్సరాలు సంక్షేమ పథకాలు అమలు చేయొచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు. ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ, రూ.500 వంట గ్యాస్ హామీలు నేరవేరబోతున్నాయన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల అయ్యిందని విమర్శించారు. అందుకే హామీల్లో కాస్త జాప్యం నడుస్తోంద న్నారు. నిరుద్యోగ భృతి మొదలుకుని డబుల్ బెడ్ రూంల వరకు అన్ని హామీలను బీఆర్ఎస్ విస్మరించిందన్నారు. అధికారం కోల్పోయాక బీఆర్ఎస్ నేతలు సహనం కోల్పోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. అర్హులకు మాత్రమే సంక్షేమ ఫలాలు అందుతాయని వెల్లడించారు. ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి,ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ కాకిరాల హరిప్రసాద్,వైస్ ఎంపీపీ శ్యామ్ సుందర్ రెడ్డి,సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,హనుమాండ్ల తిరుపతిరెడ్డి, హనుమాండ్ల నరేందర్ రెడ్డి,పెదగాని సోమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, మండల మహిళా నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్, ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోకాటి వెంకన్న, జాటోత్ సంతోష్ నాయక్, జాటోత్ సురేష్, మాలోత్ శంకర్, మండల నాయకులు విజయ పాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, కొమరయ్య, కిషన్ యాదవ్, వెంకన్న యాదవ్,రామ్ లాల్, శ్రీకాంత్, ఉపేందర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత అవగాహనపై 24న

# వ్యాసరచన పోటీలు

(మొదటిపేజీ తరువాయి..)

మారితే ఆ డబ్బులను ఎలా వినియోగిస్తారు అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించాలన్నారు. పొదుపు మరియు చక్రవడ్డీ యొక్క శక్తి పెంపు అవగాహనకై స్లోగన్ పోటీలను నిర్వహించాలని, డిజిటల్ మరియు సైబర్ పరిశుభ్రతపై పోస్టర్ కాంపిటీషన్లను ఈ నెల 24వ తేదీన నిర్వహించి, ప్రతి పాఠశాల నుండి అత్యుత్తమమైన వ్యాసరచన,స్లొగన్స్ మరియు పోస్టర్ ను ఎంపిక చేసి అదే రోజు సాయంత్రం 5గంటలలోగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డికి అందజేయాలని కలెక్టర్ నేడు ఒక ప్రకటన ద్వారా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

## చిన్నారుల మిస్సింగ్ కథ

# సుఖాంతం..

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):

గత రెండు రోజుల క్రితం పాఠశాలకు వెళ్లి సాయంత్రం ఇంటికి చేరని ఇద్దరు చిన్నారుల మిస్సింగ్ కథ సుఖాంతమైంది. చిన్నారుల మిస్సింగ్ కథనాన్ని గురువారం సీఐ నాగభూషణరావు, పట్టణ ఎస్సై జయన్నలు తమ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మిస్సింగ్ కథనాన్ని వెల్లడించారు. వనపర్తి పట్టణం పాత కోటకు చెందిన మౌనిక (12) పాత బజారుకు చెందిన పావని లు ఇద్దరూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతుండడంతోపాటు మంచి స్నేహితులు కూడా అని తెలిపారు. కాగా పావని కి గతంలో మంత్రాలయం పోయిన అనుభవం ఉండడం వల్ల ఎలాగూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉండడంవల్ల ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పకుండా పాఠశాలకు వెళ్తున్నట్లు బయటికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి రాకపోవడంతో వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీంతోపాటు పిల్లలను కిడ్నాప్ చేసే ముఠాలు వనపర్తి లో సంచరిస్తున్నాయని పుకార్లు రేపడంతో వారు మరింత ఆందోళనకు గురయ్యారు. ఈ మేరకు ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశాల మేరకు సీఐ నాగభూషణరావు మూడు ప్రత్యేక పోలీసు టీమ్ లను ఏర్పాటు చేసి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వెతికే పనిలో పడ్డారు. ఈ నేపథ్యంలోనే ఆ ఇద్దరు చిన్నారులు కర్నూలు బస్సు ఎక్కి ఎర్రవల్లి చౌరస్తాలో దిగడం అక్కడి నుంచి బీచుపల్లి ఆంజనేయస్వామి దర్శనం చేసుకొని రాత్రికి అక్కడే బస చేశారని వారు తెలిపారు. ఆ తర్వాత మంత్రాలయం వెళ్లినట్లు సమాచారం రావడంతో వనపర్తి పోలీసులు అక్కడికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ నాగభూషణరావు తెలిపారు. పోలీసులు దీంతో చిన్నారుల మిస్సింగ్ కథ సుఖాంతమైంది. రెండు రోజుల వ్యవధిలోని పోలీసులు అప్రమత్తమై చాలా చాకచక్యంగా చిన్నారులను పట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించడంతో వనపర్తి జిల్లా ప్రజలు పోలీసుల సేవలను హర్షిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవ్వాలి..

(మొదటిపేజీ తరువాయి..)

మంచి మార్కులు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులందరూ బోర్డు పరీక్షల్లో పదికి పది సాధించాలని సూచించారు. పరీక్షలు అంటే విద్యార్థులకు భయం ఉండకూడదని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సుషిత, డిటిడిఓ ఎం శ్రీనివాసులు, ఇంపాక్ట్ రవీంద్ర ధీర, ఉపాధ్యాయ నిపుణులు శ్రీనివాసులు, నాగరాజు, గోవర్ధన్, మధుసూదన్, శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి

ఉమ్మడి మెదక్ జిల్లా నేటి పోగొస్ న్యూస్ ప్రతినిధి బామిని రఘుపతి

సంగారెడ్డి జిల్లా సదాశిపేట ఇనిస్పెక్టర్ బాలస్వామి మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే ఎవరికైనా అతని యొక్క రూపు రేఖలు అనుమానము వచ్చిన కొత్తగా కనిపించిన ఒకటి రెండు సార్లు అటు ఇటు తిరుగుచున్న అతని గమనించి పోలీసులకు సమాచారము ఇవ్వాలని సదాశిపేట ఇన్స్పెక్టర్ బాలస్వామి అన్నారు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని బైపాస్ రోడ్డులో పిల్లలు ఎత్తుకుపోతున్నారని ఒక వ్యక్తిని చితకబాదిన సంఘటనను దృష్టిలో పెట్టుకుని పట్టణంలో గ్రామాలలో గాని ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారము అందించాలని లేదా 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.



## రైస్ మిల్లులో కార్మికుడు మృతి

వేములపల్లి (నేటి ఫోకస్న్యూస్)-ఫిబ్రవరి 22:

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో గల సంతోష్ రైస్ ఇండస్ట్రీస్ లో పని చేస్తున్నటువంటి కార్మికుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండల పరిధిలోని శెట్టిపాలెం గ్రామం సంతోష్ రైస్ ఇండస్ట్రీలో పనిచేస్తున్న కార్మికుడు మిరియాల రంగయ్య (60 సంవత్సరాలు) రోజువారి మాదిరిగానే వెల్ వెయిటర్ పైన శుభ్రం చేసేందుకు మెట్ల పైకి ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడగా తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు.



# పలు కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్-ఫిబ్రవరి 22:

మధిర పట్టణానికి చెందిన అల్లాడి నాగరాజు తండ్రిగారైన అల్లాడి వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమానికి హాజరై నివాళులర్పించడం జరిగింది.అనంతరం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం మాజీ ఉపసర్పంచ్ హరి కిరణ్ (బంగారు)దశదిన కార్యక్రమం పాల్గొని చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు కిసాన్ సెల్ అధ్యక్షులు దుంపా వెంకటేశ్వర రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవి, మండల నాయకులు కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ, అల్లాడి గోపాలరావు, కోట డేవిడ్, పుట్ట పుల్లారావు,వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన

# కాంగ్రెస్ నాయకులు డా.కోట రాంబాబు

## ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలకు పరామర్శ..



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ -బోనకల్లు ఫిబ్రవరి 22:** ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంలో పొట్టపింజర సంపతమ్మ ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం బోనకల్ మండలం రావినూతల గ్రామంలో దొండపాటి ఆదాం ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు..అనంతరం చింతకాని మండలం నామవరం గ్రామంలో జిల్లేపల్లి నాగేంద్రం ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.రాంబాబు వెంట వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మండల నాయకులు, ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బోర్డు మాజీ సభ్యులు




**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** మల్లా రెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ నియోజకవర్గ ఏడవ వార్డు, పెద్ద కమేలా సమీపంలోని లాలమియ బస్తి పక్కనే ఉన్న గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంను కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు మాజీ సభ్యులు ప్యారాసాని శ్యామ్ కుమార్, ప్యారాసాని భాగ్యశ్రీలు గురువారం ప్రారంభించారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్ డాక్టర్ శాంతన్, ఆర్తో డాక్టర్ శ్రావణ్ కుమార్, గైనకాలజి దంత డాక్టర్ ఉమాదేవి, ఆప్తల్ మిక్ డాక్టర్ అనీషా దీప్తి, ఆప్తమేట్రిస్ట్ డాక్టర్ సూర్య కుమారి, చిన్న పిల్లల వైద్యులు దినేష్, ఈసీజీ టెక్నీషియన్ గాయిత్రి లు రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఆనంతరం ఉచితము గా మందులు పంపిణీ చేశారు... అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేస్తామాని తెలిపారు. పరిసర ప్రాంతాలకు చెందిన రోగులు అధిక సంఖ్యలో విచ్చేసి ఉచిత మెగా వైద్య శిబిరంలో వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో 7వ వార్డుకు చెందిన బీ.అర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి విజయ సంకల్ప బస్సు యాత్రను

# విజయవంతం చేద్దాం..

### -బిజెపి మహిళా మోర్చా నాయకురాలు నారాయణదాస్ జ్యోతి రమణ

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** ఈనెల 24న వనపర్తి పట్టణంలో చేపట్టి బిజెపి విజయసంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేద్దామని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు నారాయణదాస్ జ్యోతి రమణ అన్నారు. శుక్రవారం బిజెపి జిల్లా కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ దేశాల చరిత్రలోని భారతదేశాన్ని ఒక విశ్వ గురువు స్థానంలో నిలిపిన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో చేపట్టిన సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన, అశ్విని, రాధమ్మ, సరోజ, కవిత పాల్గొన్నారు.





## బోగులంపల్లి ఎత్తిపోతుల పథకం

# నూతన కమిటీ ఎన్నిక

**ఫోకస్ న్యూస్ రాయికోడ్ పి.మధుకర్ రెడ్డి నాగనపల్లి న్యూస్:** ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు గౌరవ దామోదర రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు బొగ్గులంపల్లి ఎత్తిపోతల రైతుల సమీక్ష సమావేశంలో చైర్మన్ గా %వీణ% యాదుల్ రాయిపల్లి గారిని వైస్ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి నాగులపల్లి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యదర్శి గా సాయిపేట్ తిరుపతి (ఇందూర్) ట్రెజర్గా విట్టల్ (నాగనపల్లి) 8మంది డైరెక్టరులు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో రైకోడ్ యూత్ మండలం అధ్య క్షులు ప్రభాకర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు రాములు మరియూ అంజయ్య వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# చిన్నారుల రూపం ఒకటే.. గుణం ఒకటే!

- ఘనంగా ప్రపంచ కవల దినోత్సవం..

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** రూపం ఒకటే.. గుణం ఒకటే అంటూ కవలల తల్లిదండ్రులు వారిని చూస్తూ మురిసిపోతున్నారు. శుక్రవారం ప్రపంచ కవలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో నివసించే ప్రభుత్వ ఉపాధ్యాయుడు బత్తుల నరేష్ యాదవ్ కవిత దంపతుల కవలలు అఖిలేష్ యాదవ్ ( 8) అభిలేష్ యాదవ్ ( 8) లకు ఒకే రకమైన వస్త్రాలు ధరింపజేసి వారు మురిసిపోయారు. వనపర్తి జిల్లా పుల్గరచెర్ల గ్రామానికి చెందిన కవల పిల్లల తల్లిదండ్రులు ప్రపంచ కవలల దినోత్సవం సందర్భంగా వారితో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా తమ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించి ఉల్లాసంగా గడిపారు. మా పిల్లల పుట్టినరోజు దినోత్సవమే కాకుండా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 22న కవలల దినోత్సవం జరుపుకుంటామన్నారు.



# భారత రాజ్యాంగమే దళితుల ఎజెండా..

- మాలలు అందరూ ఒకే తాటిపై ఉండాలి..
- కరపత్రం ఆవిష్కరణలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి -జయశంకర్ ఫిబ్రవరి 22**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని భారత రాజ్యాంగమే దళితుల ఎజెండా కరపత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మరియు మాల మహానాడు రాష్ట్ర జిల్లా నాయకులు విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25న మధ్యాహ్నం 3 గంటలకు భారత రాజ్యాంగం దళితుల ఎజెండా కార్యక్రమాన్ని ఆంధ్ర మాల మహానాడు ఆధ్వర్యంలో బీవీ రావు సభ ప్రాంగణంలో కాలేజీ ఇంద్ర పాలెం లకుల కాకినాడలో జరిగే సభను జయప్రదం చేయాలని మాల సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వ్యాగరి వెంకటస్వామి నాగర్ కర్నూల్ జిల్లా సత్తి జిల్లా కార్యదర్శి గాజుల భాస్కర్ జిల్లా అధికార ప్రతినిధి సామ మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసులు ప్రచార కార్యదర్శి కూన నిరంజన్ మాల మహానాడు సీనియర్ నాయకులు మద్యల చంటి గోరేటి సూరి బిజినపల్లి మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ కూడా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ టీఎస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జిగా మల్లెపోగు శ్రీనివాస్ మాదిగ

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 22:**

గురువారం హైదరాబాద్ హబ్సిగూడ లోని సుప్రభాత్ హోటల్లో రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కోరు కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ బలోపేతం చేయడానికి ఎస్సీ వర్గీకరణ మాదిగ హక్కులు మాదిగల సంక్షేమం తదితర సమస్యల సాధనకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మరో ఉద్యమం చేయడానికి మాదిగలు సిద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు ఎక్కువ ఎంపీ సీట్లు ఇచ్చే రాజకీయ పార్టీకి మాదిగల మద్దతు ఉంటుందని అన్నారు కేంద్రంలో సంపూర్ణ మెజార్టీతో బిజెపి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పిస్తాం అన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ పై నోరు మెదపడం లేదన్నారు మాదిగ మాదిగ ఉపకులాల ఓట్లతో అధికారంలోకి వచ్చిన బిజెపి మాదిగలను విస్మరిస్తే పుట్టగతులు ఉండవు అన్నారు మాదిగల ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు కాబట్టి మాదిగ మాదిగ ఉపకులాలు బిజెపికి ఓటు వేయొద్దని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఇందులో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట ఇన్చార్జిగా మల్లె పోగు శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రమేష్ కుమార్‌కు సన్మానం

**మిర్యాలగూడ (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 22:**

స్థానిక బిజెపి కార్యాలయంలో నూతనంగా బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్నికైన ఎడ్ల రమేష్ కుమార్ భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస రావు మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం పనిచేసే వారికి బీజేపీ లో తప్పక గుర్తింపు ఉంటుందని, పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో ఏళ్లుగా ఎడ్ల రమేష్ కుమార్ కష్టపడుతున్నారని, పార్టీ కోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని కూడా వదులుకున్నారు అని ఆయన గుర్తు చేశారు, ఈ సందర్భంగా యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పెదమాం భరత్ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనపర్తి సత్యప్రసాద్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంటు సైదులు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రతన్ సింగ్ నాయక్, బిజెపి దళిత మోర్చా జిల్లా కార్యదర్శి మంద శివ మాదిగ, యువ మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు మొదల అశోక్, నరేష్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన శ్రీ వెంకటేశ్వర స్వామి

# 22వ బ్రహ్మోత్సవాలు





- **ఆరు రోజులపాటు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తాము**
- **ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్**

**నేటి ఫోకస్, కంటోన్మెంట్:**

బోయిన్ పల్లిలోని శ్రీవెంకటేశ్వర స్వామి 22వ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం నుండి ఫిబ్రవరి 27 వరకు 6రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయని, ఆలయ కమిటి చైర్మెన్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, ఆలయ కమిటీ అధ్యక్షులు నారాయణ తెలిపారు. బోయిన్ పల్లి న్యూ సిటీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మొదటిరోజు అంకురార్పణ పూజ కార్యక్రమలను ఆలయ కమిటీ చైర్మన్ జంపన ప్రతాప్, అధ్యక్షులు రుమాండ్ల నారాయణ, వెంకటేశ్వర స్వామి భక్తుడు నరేష్ లీడర్ బాబు లు, శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిరవహించడానికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యక ఏర్పాట్లు చేశారు. 22వ తేదీ నుంచి ఫిబ్రవరి 27 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు, 26న భారీ శోభాయాత్ర, కల్యాణం రోజున స్వామివారికి సారె సమర్పిన, బ్రహ్మోత్సవాల సమయంలో నిత్యాన్నదానంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మణ్, చింతకింది జగన్నాథం, రామ్మోహన్ రావు, నరేష్ లీడర్ బాబు, మోహన్ రావు, ఆత్మనంద రెడ్డి, సాంబశివ రావు, నర్సింగరావు, పెంట రెడ్డి, సుధీర్, ఆలయ అర్చకులు పవన్ స్వామి, దీపక్ స్వామి, శ్రీధర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# యువత సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలి

**– డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు:రావులపాటి నాగరాజు**

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ఫిబ్రవరి 22:**

బోనకల్ మండలం రావినూతల హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు బోనకల్ ఎస్సై మధుబాబు చేతుల మీదగా అందజేయడం జరిగింది.తన అనంతరం ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో ఎక్కువ శాతం మార్పులు సాధించాలని భయపడాల్సిన అవసరం లేదని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం మీపై ఉన్నదని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు, రావులపాటి నాగరాజు మాట్లాడుతూ డివైఎఫ్ఐ భగత్ సింగ్, చేగువేరా, స్ఫూర్తితో యువకుల సమస్యలపై పోరాడుతుందని మీరు కూడా ప్రశ్నించే తత్వం అలవరించుకోవాలని పేర్కొన్నారు రావినూతల హై స్కూల్, హెచ్ఎం దామాల పుల్లయ్య, మాట్లాడుతూ మన స్కూల్లో చదువుతున్న పత్తి విద్యార్థి ర్యాంకులు సాధించాలని ఆ రకంగా మీ ప్రణాళిక ఉండాలని విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బోనకల్ హెడ్ కానిస్టేబుల్, సువర్ణ బాబు, బ్లూ కోడ్ డి కృష్ణ పోలీస్ సిబ్బంది శేఖర్, రావినూతల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సిహెచ్ వెంకటేశ్వరరావు, హై స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది ఎం శ్రీనివాసరావు, సిహెచ్ కోటేశ్వరరావు, డివైఎఫ్ఐ డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు, గుగులోతు నరేష్, డివైఎఫ్ఐ నాయకులు ధరావత్ హరి, మరీదు, వెంకీ, గుగులోత్ గణేష్, గుగులోత్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు ఇబ్బందీ కలగకుండా ముందస్తు జాగ్రత్తలు



**దామరచర్ల (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 22 :**

దామరచర్ల మండలం వాడపల్లి క్రిష్ణా నది తీరంలో గల శ్రీ మీనాక్షీ అగస్థేశ్వర స్వామి వారి ఆలయం దర్శించుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి. మహాశివరాత్రి వేడుకలకు విచ్చేయు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లపై ఆలయ కమిటీ వారికి మరియు గ్రామ నాయకులకు తెలియజేయడం జరిగింది. మహాశివరాత్రి వేడుకలకు విచ్చేయు భక్తులకు పార్కింగ్ మరియు స్నానాలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

